**(15) Land grabbers indulging in preparing of fake land documents pertaining to one NRI land nabbed by SOT & PS Choutuppal Rachakonda – Fake documents of land, other incriminating material & net cash Rs.8 seized**

The sleuths of SOT and Choutuppal Rachakonda apprehended (15) land grabbers who were indulging in preparation of fake land documents pertaining to one NRI land and seized Rubber Stamps, Computer used to make Aadhar card, Forged land documents and Rs.8 Lakhs cash from the possession of the accused persons.

**Accused person arrested:**

1. Korni Mahesh S/o Sri K.Swamy age:42 Occ:real estate R/o H.No.11, Raghavapuram (v) Bibinagar (m) Yadadri district
2. Bujya Sambaiah S/o Sri B.Yadagiri age:69 Occ:real estate broker R/o Raghavapuram, Bibinagar
3. Bala Chary S/o Nagabhushnam age:36 Occ:carpenter R/o Gurraladandi, Bibinagar
4. Bijli Yadgiri S/o B.Yellaiah age:49 Occ:RTC conductor at Yadgirigutta depot R/o H.No.2-31/1, Raghavapuram, Bibinagar
5. Sonumankar Shankar S/o Govind Rao age:49 Occ:Coolie R/o Pansle colony Ranga Reddy dist N/o Kolambi (v) Naigar (Tq) Nanded dist Maharashtra
6. Jitender Kumar Bhandari Jain S/o Sri Parasmal Bhandari Jain age:45 Occ:plastic items shop at Chaitanyapuri R/o H.No.18-164, Road no.5, Kamala Nagar, besides DCB Bank, Gaddiannaram
7. Buyya Baswaraju S/o Sri B.Sambaiah age:32 Occ:Lecturer in Jagruthi Degree College, Bhongir R/o H.No.1-1-133, Urban Colony, Bhongir
8. Teegela Narsing S/o T.Krishna age:29 Occ:laptop technician R/o 41-84, Sanjaypuri Colony, Jagadgirigutta
9. Panjala Pentaiah Goud S/o Sri P.Narayana Goud age:42 Occ:contract works R/o Villa No.5, Amulya Homes, Dammaiguda
10. Sainoja Venugopal Chary S/o Sri S.Panduranga Chary age:35 Occ:welder R/o H.No.24-46, Ranga Reddy Nagar, Balanagar
11. N.Srinivas S/o Sri N.Anjaiah age:27 Occ:TATA ACE driver R/o H.No.4-24-793, Panchshila Colony, Qutbullahpur
12. Banoth Laxman S/o Sri Banoth Thavru age:37 Occ:Telangana Dhaba in Teacher's Colony, Bhongir R/o Housing Board Colony, Bhongir
13. Kommidi Malla Reddy S/o Sri K.Narsi Reddy age:52 Occ:construction business R/o H.No.7-23/7, JSN Nagar Colony, St No.8, Habsiguda, Hyd
14. Pingal Reddy S/o age: Occ:business R/o
15. Ch.Prashanth S/o Sri Ch.Yadgiri age:26 Occ:driver of TATA ACE R/o H.No.24-1322, Lenin nagar, Srinivas Nagar, Jagadgirigutta

**Brief facts:**

One Deepak Kant Vyas is the owner of 24 acres of land at Raghavapuram village in Bibinagar Mandal. He is NRI staying in USA and since last 15 years had not visited his land. Taking advantage of this the accused persons Mahesh, Sambaiah, Bala Chary and Yadgiri conspired to grab the land by impersonating Deepak Kanth Vyas. In pursuance of their conspiracy, they decided to prepare fake Patta Pass Book, Title Deed Book and get the land registered.

Sambaiah who is an old timer in the real estate business knew that one Pentaiah Goud R/o Dammaiguda was having empty Patta Pass Book and empty Title Deed Book with him and he approached him and gave Rs.50 K and took the empty books from him. In the meantime Bala Chary and Yadgiri approached Laxman and gave him Rs.3,000/- and gave stamp imprints of MRO Office and asked him to get new ones prepared. Bala Chary also approached his brother-in-law Venu and told him about their plan and requested him to bring one person to impersonate as Deepak Kanth Vyas and also to get one Aadhar Card of that fake person prepared as Deepak Kanth Vyas and gave him Rs.15K. Venu contacted his friend Srinivas who brought Shankar, a papuper and offered him money to act as Deepak Kanth Vyas for the registration for which he agreed and gave his photographs and initially they gave him Rs.10K. Venu approached his friend Narsing with the photograph of Shankar and gave him Rs.1,000/- and got the Aadhar Card of Shankar prepared with the name of Deepak Kanth Vyas and photograph of Shankar. Venu handed over the Aadhar Card and the remaining photographs of Shankar to Bala Chary. Mahesh, Sambaiah, Chary and Yadgiri pasted the photographs of Shankar in the Passbook and Title deed and Sambaiah brought his son Baswaraj and got the details of Deepak Kanth Vyas filled in them and pasted the photograph of Shankar and put the MRO, RDO stamps brought by Lakshman and Baswaraj signed as MRO and RDO.

Then Mahesh approached Malla Reddy and Pingal Reddy and told him about the 24 acres of land and preparation of the fake documents and also told him that one person is ready to register the land as Deepak Kanth Vyas. Mahesh also told him that he spent a lot of money for the preparation of the documents and fake owner. Malla Reddy gave Rs.15 Lakhs to Mahesh and asked him to plan secretly so that no one gets any doubt. He advised Mahesh not to go for direct registration as everyone in the village is aware about the land and instead asked Mahesh to get AGPA of the land done by Shankar in the name of any third party. Accordingly Mahesh approached his friend Jitender Bhandari and told him about the plan and gave him Rs.1 Lakh and Shankar made AGPA of the land in the name of Jitender Bhandari which was got registered. Malla Reddy and Pingal Reddy advised Mahesh to get the land registered in the name of their friends Arvind Reddy and Ravinder Reddy and on 13-05-16 all of them went to Sub-Registrar Office, Choutuppal and got the land registered in the name of Arvind Reddy and Ravinder Reddy by Jitender Bhandari. Srinivas took Prashanth to sign as one of the witness for which he paid him money. After that Malla Reddy approached Pingal Reddy and he transferred Rs.10 Lakhs into the account of Mahesh through RGTS. Malla Reddy gave Rs.15 Lakhs cash to Mahesh.

When the original owner Deepak Kanth Vyas came to know about this he approached Choutuppal Sub-Registrar who lodged complaint with Choutuppal P.S and a case in Cr.No.282/16 U/s 419, 420, 468, 471, 473, 474, 120(B) IPC Sec 82 (C) Registration Act is registered and with the assistance of SOT Rachakonda the accused persons were apprehended on 02-12-16 by Choutuppal P.S and all the incriminating material were seized:

1) Rubber Stamps from the possession of Bala Chary
2) Computer used to make Aadhar card from possession of Narsing
3) Forged AGPA, Sale Deed and other land documents from Malla Reddy
4) Rs.8 Lakhs cash (Rs.1.5 Lakhs from Jitender, Rs.1 Lakh from Sambaiah, Rs.50K from Pentaiah, Rs.4 Lakhs from Mahesh and Rs.1 Lakh from Yadgiri)

The arrests were made by Sri S.Naveen Kumar Inspector of Police, PS Choutuppal and Sri K.Narsing Rao, I/C SOT Rachakonda Sri Anjaneyulu S.I and other staff of SOT, Rachakonda and Choutuppal PS


ఆదివారం 4-12-2016

దర్జాగా కబ్జా..!

నకిలీ పాస్ పుస్తకంలో నకిలీ దీపక్‌కాంత్

- రాఘవాపురంలో ఎన్ఆర్ఐకి చెందిన 24 ఎకరాలు ఆక్రమణ
- ఎకరం రూ.35లక్షలు..
- సీఎం కేసీఆర్‌కు బాధితుడి ఫిర్యాదు
- ప్రభుత్వ ఆదేశాలతో రంగంలోకి దిగిన రాచకొండ పోలీసులు
- 15 మంది నిందితుల అరెస్ట్ ఆరుగురు పరారీలో..

- ప్రధాన వార్త మెయిన్ లో

సాక్షి, యాదాద్రి :

యాదాద్రి భువనగిరి జిల్లాలో భారీ భూ కుంభకోణం వెలుగుచూసింది. అధికారులు, రాజకీయ నాయకులు రికార్డులను తారుమారు చేసి ఎన్ఆర్ఐకి చెందిన 24 ఎకరాల భూమిని కబ్జా చేశారు. హెచ్ఎండీఏ పరిధిలో హైదరాబాద్ శివారులో ఉన్న మండలాల్లో కోట్లాది రూపాయల విలువ చేసే భూములను రాజకీయ నాయకులు, అధికారులు కలిసి అక్రమిస్తున్నారనడానికి ఈ ఘటనే నిదర్శనం. కొన్నేళ్లుగా ఈ ప్రాంతంలో గ్యాంగ్‌స్టర్ నయీమ్ పేరుతో

- మిగతా 2లో ▶

Sun, 04 December 2016
epaper.sakshi.com//c/15107753

# దర్జాగా కబ్జా..!

▶ మొదటి పేజీ తరువాయి

జరిగిన భూ అక్రమణ దందాలు వెలుగు చూసిన విషయం తెలిసిందే. రాచకొండ కమిషనరేట్ పరిధిలోని రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్‌లో భూదాన్ బోర్డు మాజీ అధ్యక్షుడురాజేందర్‌రెడ్డిని శుక్రవారం రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ పోలీస్‌లు అరెస్ట్ చేశా రు. తాజాగా బీబీనగర్ మండలం రాఘవాపురం లో సుమారు రూ. 10కోట్లు విలువచేసే 24 ఎకరాల భూమి(ఎకరం రూ.35 లక్షలు) స్థానిక ఎంపీపీ భర్త టీఆర్ఎస్ నేత గోలి పింగల్‌రెడ్డి, మరో 22 మంది కలిసి అక్రమంచిన ఘటన వెలుగుచూసింది.

**ఏం జరిగిందంటే...**

బీబీనగర్ మండలం రాఘవాపురం గ్రామంలో హైదరాబాద్‌లోని నల్లకుంటకు చెందిన సీహెచ్ వెంకటేశ్వర్లు, పి.నాగేశ్వర్‌రావు మరో 11మందికి సంబంధించిన సర్వే నెంబర్ 567లోని 12ఎకరాల 22 గుంటలు, 569లోని 9ఎకరాల 19గుంటలు, 583లోని 2ఎకరాలు మొత్తం 24ఎకరాల ఒక గుంట భూమిని 1992లో ఎన్ఆర్ఐ దీపక్‌కాంత్‌వ్యాస్ కొన్నేళ్ల క్రితం కొనుగోలు చేశాడు. అలాగే తన భార్య శ్వేతవ్యాస్ పేరుమీద 586సర్వే నెంబర్‌లోని 2ఎకరాల 6 గుంటలు, తన సోదరుడు విమల్‌కాంత్ వ్యాస్ పేరు మీద 583సర్వే నెంబర్‌లోని 2ఎకరాల భూమిని కొనుగోలు చేశాడు. 586, 583 సర్వే నెంబర్ల భూములు జస్టీ పార్వతీదేవి నుంచి కొనుగోలు చేసి పాస్‌బుక్‌లు, టైటిల్ డీడీలు పొందాడు. అనంతరం దీపక్‌కాంత్ యూఎస్ఏకు వెళ్లిపోయాడు.

**నకిలీ పాస్‌బుక్‌లు, స్టాంప్‌లతో...**

దీపక్‌కాంత్‌వ్యాస్‌కు చెందిన 567 సర్వే నెంబర్‌లోని 12ఎకరాల 19 గుంటలు, 569లోని 9ఎకరాల 19 గుంటలు, 583లోని రెండెకరాల భూమి మొత్తం రెండు గుంటలు తక్కువ 24 ఎకరాలను బీబీనగర్‌కు చెందిన కొమ్మిడి వంశీకష్ణారెడ్డి, భట్టగూడెంకు చెందిన వ్యక్తి జొన్నవాడ మహిపాల్‌రెడ్డి కబ్జా చేశాడు. 2007నుంచి ఈసర్వే నెంబర్లలోని భూములు రెవెన్యూ రికార్డుల్లో పట్టాదారులుగా దీపక్‌కాంత్ వ్యాస్ ఉండగా కబ్జాలో మాత్రం వంశీధర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి పేర్లు వస్తున్నాయి.

**మరో దీపక్‌కాంత్‌ను సృష్టించారు**

కబ్జాదారులు భూ యజమానికి దీపక్‌కాంత్‌వ్యాస్‌కు బదులుగా కొత్త దీపక్‌కాంత్‌ను సృష్టించారు. అధికారులను మచ్చిక చేసుకుని రెవెన్యూ రికార్డుల్లోని దీపక్‌కాంత్ ఆధార్‌కార్డును తీసుకొని నకిలీ ఆధార్ కార్డు, నకిలీ పాస్‌బుక్ తయారు చేశారు. ఈ పాస్‌బుక్‌లో దీపక్‌కాంత్‌కు బదులుగా గుర్తుతెలియని వ్యక్తి ఫొటో పెట్టి నకిలీపాస్‌బుక్‌లు పొందారు. మే 18, 2016న దీపక్‌కాంత్ హైదరాబాద్‌లోని గడ్డిఅన్నారంకు చెందిన బండారు జితేందర్‌కుమార్, హైదరాబాద్ హబ్సిగూడకు చెందిన జిల్లాల రవీందర్‌రెడ్డి, మలిపెద్ది అరవింద్‌రెడ్డికి జీపీఏ చేసినట్లు రికార్డులు సృష్టించి సేల్‌డీడీ కోసం బీబీనగర్ తహసీల్దార్ కార్యాలయంలో ఆర్జీ చేశారు. కాగా రెవెన్యూ రికార్డుల్లో పట్టదారు, కబ్జదారుల పేర్లు వేర్వేరుగా వస్తుండడంతో తహసీల్దార్ సెల్ డీడీ చేయడానికి నిరాకరించారు. దీంతో ఇది అక్కడికే ఆగిపోయింది. ఆతర్వాత దీపక్‌కాంత్‌వ్యాస్‌కు సంబంధించిన మ ధ్యవర్తికి భూమి కబ్జా అయిన విషయం తెలిసింది. మధ్య వర్తిని మచ్చిక చేసుకోవడాదనికి కబ్జాదారులు రూ.50 లక్షల ఒప్పందం కుదుర్చుకున్నారని సమాచారం. 24 ఎకరాల భూమి విలువ సుమారు రూ.10 కోట్ల వరకు పలుకుతుండడంతో మధ్యవర్తి అక్రమార్కులకు సహకరించలేదు. భూకబ్జా అయి న విషయాన్ని అమెరికాలో ఉంటున్న దీపక్‌కాంత్ వ్యాస్‌కు మధ్యవర్తి సమాచారం చేరవేశాడు. కాగా దీపక్‌కాంత్ భూమికి సంబంధించిన పట్టాదారు పాస్‌పుస్తకాలు, టైటిల్ డీడ్ పోయాయి.దీపక్ కాంత్ తన భూమికబ్జా జరిగిన విషయం, పట్టాదారు పాస్‌పుస్తకాలు పోయిన విషయాన్ని సెప్టెంబర్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్, ఐటీ మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లాడు. వెంటనే స్పందించిన సీఎం, ఐటీ మంత్రి విచారణ



స్వాధీనం చేసుకున్న నగదు, డాక్యుమెంట్లను పరిశీలిస్తున్న సీపీ భగవత్

జరపాలని డిప్యూటీ సీఎం మహమూద్ అలీకి సూచించారు. ఈ మేరకు డిప్యూటీ సీ ఎం అక్టోబర్ 13వ తేదీన బీబీనగర్ తహసీల్దార్ అశోక్‌రెడ్డిని తన కార్యాలయానికి పిలిపించి జరిగి న విషయాన్ని అడిగి తెలుసుకున్నాడు. వెంటనే కబ్జాదారులకు నోటీస్‌లు ఇవ్వాలని ఆదేశించారు. నిజమైన భూమి యజమాని దీపక్ కాంత్ వ్యాస్‌కు పట్టాదారు, టైటిల్ డీడ్ డూప్లికేట్ ఇవ్వాలని ఆదేశించారు.అయితే సేల్ డీడ్ కోసం ఈ సంవత్సరం మే 18న దరఖాస్తు చేసుకున్న కబ్జాదారులైన వంశీకృష్ణారెడ్డి, మహిపాల్‌రెడ్డికి నవంబర్ 17న తహసీల్దార్ నోటీస్‌లు ఇచ్చారు. వీరిలో మహిపాల్‌రెడ్డి ఇటీవల మృతి చెందాడు. అయితే వెంటనే ఆ భూమితో మాకెలాంటి సంబంధంలేదని కబ్జాదారులు బీబీనగర్ తహసీల్దార్‌కు లిఖిత పూర్వకంగా రాసి ఇచ్చారు. తహసీల్దార్ విచారణ అనంతరం జరిగిన తప్పును గుర్తించి నిజమైన పట్టాదారు దీపక్‌కాంత్ వ్యాస్‌కు డూప్లికేట్ పట్టాదారు పాస్ పుస్తకాలు, టైటిల్ డీడ్‌లు ఇచ్చారు. కబ్జా జరిగిన విషయంపై దీపక్ కాంత్ వ్యాస్ రాచకొండ పోలీస్‌లకు ఫిర్యాదు చేశారు. చౌటుప్పల్ సబ్ రిజిస్టార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ కావడంతో రాచకొండ సీపీ అక్కడి ఇన్స్పెక్టర్ నవీన్‌కుమార్‌ను విచారణాధికారిగా నియమించారు. దీంతో భూకబ్జాతోపాటుఅందులో ఉన్న వారందరిపై కేసు నమోదు చేశారు.

**వెంచర్‌చేసి అమ్మకానికి పెట్టారు**

బీబీనగర్ చెందిన టీఆర్ఎస్ నాయకుడు గోలిపింగల్‌రెడ్డి, పంజాల పెంటయ్య, కొమ్మిడి మల్లారెడ్డి, బిజిలియాదగిరి, బుయ్యసాంబయ్య, కొర్ని మహేష్, బానోతు లక్ష్మణ్‌లతోపాటు మొత్తం 21 మంది కలిసి భూమిని రిజిస్ట్రేషన్ చేసుకుని వెంచర్ ప్రారంభించారు. భూమిని చదునుచేసి అమ్మకానికి పెట్టి న సమయంలో విషయం బయటపడింది. అయితే దీపక్‌కాంత్ తనభూమిని అమ్ముతున్న నకిలీ దీపక్‌కాంత్ వ్యాస్ అమ్మకానికి పెట్టారు. ఇందులో ఉన్న మొత్తం సభ్యులుముఠాగా ఏర్పడి భూ కుంభకోణానికి పాల్పడ్డారు. వీరికి అధికారులు సహకరించారు.

**గుట్టు చప్పుడు కాకుండా రిజిస్ట్రేషన్..!**

రాఘవాపురం గ్రామానికిచెందిన సర్వేనెంబర్ భూమికి సంబంధించిన రెవెన్యూ రికార్డులను తారుమారు చేశారు. బీబీనగర్ తహసీల్దార్‌కార్యాలయం, భువనగిరి ఆర్డీవో కార్యాలయం రబ్బర్ స్టాంప్‌లను తయారు చేశారు. భూ యజమానికి సంబంధించిన నకిలీ ఆధార్‌కార్డు, పాస్‌బుక్‌లను శంకర్ అనే వ్యక్తి ఫోటో పెట్టి తయారు చేశారు. బీబీనగర్‌లో సబ్‌రిజిస్టార్ కార్యాలయం ఉన్నా గుట్టు చప్పుడు కాకుండా పనికానిచ్చేందుకు చౌటుప్పల్ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని ఎంచుకున్నారు. అక్కడి అధికారులు సిబ్బంది,డాక్యుమెంట్ రైటర్ సహకారంతో గుట్టుచప్పుడుకాకుండా రిజిస్ట్రేషన్ చేశారు.

**15 మంది అరెస్ట్**

భూ ఆక్రమణలో ప్రేమయం ఉన్న 21 మందిలో శనివారం రాచకొండ పోలీసులు 15 మంది అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మరో ఆరుగురు పరారీలో ఉన్నట్లు సీపీ మహేష్ భగవత్ తెలిపారు.

**డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు విచారణ**

అసలు పట్టాదారుకు తెలియకుండా కొందరు వ్యక్తులు భూమిని అక్రమించుకున్న విషయం తేలింది. డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు విచారణ జరిపి అసలైన పట్టాదారుకు పాస్ పుస్తకాలు, టైటిల్ డీడ్ ఇవ్వడం జరిగింది.

–అశోక్‌రెడ్డి, తహసీల్దార్, బీబీనగర్